ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.12.24 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో రేపు నిర్వహిస్తారు.

2. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి గౌరవ సూచికంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల పాటు జాతీయ సంతాప దినాలుగా ప్రకటించింది.

3. తెలంగాణ ప్రభుత్వం కూడా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి గౌరవ సూచికంగా వారం రోజులు సంతాప దినాలు ప్రకటించడంతో పాటు ఈరోజు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ప్రకటించింది

4. తక్కువ నీరు , పురుగు మందులు అవసరమయ్యే విత్తనోత్పత్తిపై భారతీయ బీజ్ సహకార సమితి లిమిటెడ్ ఎక్కువ దృష్టి పెట్టాలని కేంద్ర హోం , సహకార మంత్రి అమిత్ షా అన్నారు.

## NATIONAL MOURNING

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి గౌరవసూచకంగా ఏడు రోజుల జాతీయ సంతాప దినాలు ప్రకటించారు. ఈరోజు జరగాల్సిన అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి . అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని అవతనం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తి ప్రభుత్వ

లాంఛనాలతో నిర్వహి స్తారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది.

**NSD**

## PM MANMOHAN CONDOLENCE

దివంగత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, జ్యోతిరాధిత్య సింధియా, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధి, తదితరులు ఈరోజు న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో పుష్పగుచ్చాలతో నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన పార్ధివ దేహాన్ని న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. రేపు మన్మోహన్ సింగ్ కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహిస్తారు.

అనంతరం వీడియో సందేశంలో మోదీ మాట్లాడుతూ , మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల దేశం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రజలు పోరాటాలను అధిగమించి మరింత ఎత్తుకు ఎదగడం ఎలా అనేదానికి మన్మోహన్ సింగ్ జీవితం భవిష్యత్తు తరాలకు ఒక ఉదాహరణ అని ప్రధాన మంత్రి అన్నారు.
డాక్టర్ మన్మోహన్ సింగ్ నిజాయితీపరుడిగా, గొప్ప ఆర్థికవేత్తగా, సంస్కరణలకు తనను తాను అంకితం చేసుకున్న నాయకుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ అన్నారు. మాజీ ప్రధానమంత్రి భారతరత్న పివి నరసింహారావు మంత్రివర్గంలో సింగ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు, ఆ సమయంలో ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న దేశానికి ఆర్థిక పరంగా కొత్త దిశను అందించారని ప్రధానమంత్రి అన్నారు.

NSD

## MANMOHAN SINGH - GLOBAL TRIBUTE

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాయకులు తమ హృదయపూర్వక నివాళులు అర్పించారు. సంతాపాన్ని పంచుకున్నారు. డాక్టర్ సింగ్ ఆఫ్ఘనిస్తాన్ ప్రజలకు దృఢమైన మిత్రుడు స్నేహితుడు అని ఆఫ్ఘనిస్తాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్, ఒక సామజిక మాధ్యమ పోస్ట్‌లో అభివర్ణించారు. డాక్టర్ సింగ్‌ను "దయగల తండ్రి లాంటి వ్యక్తిగా" తమ దేశానికి ప్రియమైన స్నేహితుడుగా మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్ X లో అభివర్ణిస్తూ తన విచారాన్ని వ్యక్తం చేసారు. ఇండో-రష్యన్ సంబంధాలను బలోపేతం చేయడంలో డాక్టర్ సింగ్ ముఖ్యమైన పాత్రను భారతదేశంలోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ ప్రముఖంగా ప్రస్తావించారు. మన్మోహన్ మృతి భారత్ , రష్యా రెండింటికీ తీవ్ర విచారం , దుఃఖ సమయమని ఎక్స్ లో ఆయన పేర్కొన్నారు. డాక్టర్ సింగ్ మనోహరమైన ప్రవర్తన , ఆర్థికవేత్తగా ఆయన నైపుణ్యం , భారత్ పురోగతి పట్ల మన్మోహన్ తిరుగులేని నిబద్ధతను కూడా అలిపోవ్ తన పోస్టులో ప్రశంసించారు.
NSD

**TELANGANA-CONDOLENCE**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ప్రముఖ ఆర్థికవేత్తల్లో మన్మోహన్ సింగ్ ఒకరని, ఆయన ఒక గొప్ప నేత, సంస్కరణ కర్త, అన్నింటికి మించి ఈ తరానికి చెందిన గొప్ప మానవతావాదిగా ముఖ్యమంత్రి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన ఒక గొప్ప దార్శనికుడని, నిఖార్సైన నిజాయితీపరుడని రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలా ఉండగా, ఆయన మృతికి సంతాపంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడంతో పాటు వారం రోజులు సంతాప దినాలుగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది.

**NSD**

**MANMOHAN – CONDOLENCE**

అంతకుముందు పలువురు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి తన సందేశంలో, దేశం గర్వించదగిన వారిలో మన్మోహన్ ఒకర ని, భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలకమైన కృషి చేశారని అన్నారు. ఆర్‌బీఐ గవర్నర్‌గా , ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ముఖ్యమైన పాత్ర పోషించారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

## AMIT SHAH – BBSSL

తక్కువ నీరు , పురుగుమందులు అవసరమయ్యే విత్తనోత్పత్తిపై భారతీయ బీజ్ సహకార సమితి లిమిటెడ్ ఎక్కువ దృష్టి పెట్టాలని కేంద్ర హోం , సహకార మంత్రి అమిత్ షా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన బీబీఎస్ఎల్ సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ... చిన్న రైతులు అత్యధిక దిగుబడులు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనికత "శేహ్కార్ సే సమృద్ధి"ని సాకారం చేయడంలో, రైతులకు సాధికారత కల్పించడంలో BBSSL కీలక పాత్ర పోషిస్తుందని హోం మంత్రి అన్నారు. భారతదేశ సాంప్రదాయ విత్తనాల సేకరణ, సంరక్షణపై దృష్టి పెట్టాలని ఆయన BBSSLకి పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో, 2025-26 నాటికి అదనంగా 20 వేల సహకార సంఘాలతో అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని అమిత్ షా సమితికి సూచించారు. భారతదేశ సాంప్రదాయకంగా పోషక విలువలు కలిగిన విత్తనాలను సేకరించి , సంరక్షించేందుకు BBSSL వేగంగా పని చేస్తోందని హోం మంత్రి తెలిపారు. IFFCO, KRIBHCO మన దేశీయ, సంకర విత్తనాల పోషక విలువలను అంచనా వేయాల్సిన అవసరాన్ని అమిత్ షా నొక్కి చెప్పారు.

NSD

## BAL-PURASKAR

రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము నిన్న న్యూఢిల్లీలో ఏడు కేటగిరీలలో అసాధారణ విజయాలు సాధించిన 17 మంది పిల్లలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాన్ని ప్రదానం చేశారు.

14 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పురస్కార గ్రహీతలు కళలు , సంస్కృతి, ధైర్యసాహసాలు, ఆవిష్కరణలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం , సామాజిక సేవ , క్రీడలు పర్యావరణంలో వారి విశేష కృషికి ఈ గుర్తింపు పొందారు. ప్రతి పురస్కార గ్రహీతకు పతకం , ధృవపత్రం, సైటేషన్ బుక్‌లెట్ అందించారు. ఈ సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి కూడా అవార్డు గ్రహీతలతో సంభాషించారు.

NSD

**SHOOTING- NATIONAL CHAMPIONSHIP**

ఢిల్లీలోని, తుగ్లకాబాద్‌లో జరిగిన 67వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ లో, ఒలింపియన్ విజయవీర్ సిద్ధూ పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నా రు. పారిస్ ఒలింపిక్స్ లో తొమ్మిదో స్థానంలో నిలిచిన విజయ్‌వీర్ 40 షాట్లలో 28 షాట్లు చేశా రు. కాగా మరో ఒలింపియన్ గురుప్రీత్ సింగ్ 25 షాట్లతో రజతం గెలుచుకోగా , శివమ్ శుక్లా 23 షాట్లతో కాంస్యం సాధించారు.

NSD

**WAVES OTT**

ఆన్ లైన్ ఓటిటి వేదిక వేవ్స్ డౌన్ లోడ్లు ఒకే నెలలో 10 లక్షలకు పైగా దాటిందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మైలురాయి సాంస్కృతిక మూలాలతో భారత్ విడదీయరాని బంధాన్ని ప్రతిబింబిస్తుందని సామాజిక మాధ్యమ వేదికగా ఆయన చేసిన వరుస ట్వీట్లలో పేర్కొన్నారు. భారత్ కు చెందిన ప్రసారభారతి అందిస్తున్న ఈ ఓటిటి వేదిక పాత తరానికి చెందిన రామాయణం, మహాభారత్ లాంటి టివి సీరియల్స్ తో పాటు కొత్త తరానికి చెందిన విషయాలతోనూ అబ్బురపరుస్తోందని అన్నారు.

NSD

**CRICKET-IND-AUS - DAY 2**

మెల్‌బోర్న్  లో భారత్‌తో జ   రుగుతున్న   బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా  తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా జట్టు    474 పరుగులకు ఆలౌట్ అయింది.   311 పరుగులతో రెండో రోజు ఆట ప్రారంభించిన ఆ   స్ట్రేలియా జట్టు మరో   163 పరుగులు జోడించి మిగతా 4 వికెట్లు కోల్పోయింది. ఆ స్ట్రేలియా   ఇన్నింగ్స్ లో స్టీవ్ స్మిత్     సెంచరీ సాధించగా, సామ్ కాన్‌స్టాస్  60 పరుగులు , ఉస్మాన్ ఖావాజా  57 పరుగులు,  లబుషేన్  72 పరుగులు చేశారు.

భారత బౌలర్లలో బుమ్రా  4 వికెట్లు పడగొట్టగా , రవీంద్ర జడేజా  3,  ఆకాశ్ దీప్  2,  వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశారు.  అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ  3 పరుగులు చేసి  మరోసారి నిరాశ పరిచారు. కెఎల్ రాహుల్ 24 పరుగులు చేసి ఔటయ్యారు. మాజీ ప్రధాన  మంత్రి మన్మోహన్‌సింగ్ గౌరవార్థం భారత క్రికెటర్లు చేతికి నల్ల బ్యాండ్లు ధరించా రు. కడపటి వార్తలందే సమయానికి      భారత్   4 వికెట్లు కోల్పోయి 155 పరుగులతో ఆడుతోంది.

**NSD**

**DAY.WOMEN'S CRICKET**

మహిళల క్రికెట్‌లో ,  భారత్,  వెస్టిండీస్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల     ICC  ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో మూడవ ,  చివరి వన్డే వడోదరలోని కోటంబి స్టేడియంలో జరుగుతోంది. కడపటి వార్తలు అదే సమయానికి వెస్టిండీస్    36  ఓవర్లలో  8  వికెట్ల నష్టానికి  152 పరుగుల వద్ద ఆడుతోంది.  అంతకుముందు, వెస్టిండీస్ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్ ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకుంది.

NSD

**HIMANI                    DP-I          27.12.2024**

**REV. PM-MANMOHAN CONDOLENCE**

Vice President Jagdeep Dhankar and Prime Minister Narendra Modi paid their last respects to the late former Prime Minister Dr. Manmohan Singh at his residence in New Delhi today. Union Ministers Amit Shah, JP Nadda, Rajnath Singh, Jyotiraditya Scindia and former Congress President Sonia Gandhi among other leaders also visited his residence and offered

floral tributes to him. According to Congress sources, the mortal remains of former Prime Minister will be brought to Congress headquarters in the national capital tomorrow for people to pay their last respects. His last rites is also expected to be performed tomorrow.

<><>PALLAVI/DIWAKER/1058 HRS

HIMANI RANA: SAPNA DP-I 27.12.2024

**TELANGANA-CONDOLENCE**

Telangana Chief Minister Revanth Reddy expressed deepest condolence for the bereaved family members of former Prime Minister Dr Manmohan Singh. In a condolence message the Chief Minister termed Dr Singh as one of the greatest economists, leaders, reformer, and above all, a humanitarian of our times. He said Dr. Singh was a man of virtue and impeccable integrity. Meanwhile the State announced holiday today for all government offices and educational institutions as a mark of respect. The State government also issued orders to observe week long mourning period.

<><>SURESH DHARMAPURI/HYDERABAD/MAIL/1132 HRS

**MANMOHAN SINGH - GLOBAL TRIBUTE**

Global leaders have paid heartfelt tributes to India's former Prime Minister, Dr. Manmohan Singh. Leaders from across the globe have shared their condolences. Former Afghan President Hamid Karzai, in a social media post described Dr. Singh as a steadfast ally and friend to the people of Afghanistan. Former Maldivian President Mohamed Nasheed expressed his sorrow on X, calling Dr. Singh a "benevolent father figure" and a beloved friend of the Maldives. Russian Ambassador to India, Denis Alipov, highlighted Dr. Singh's significant role in strengthening Indo-Russian relations. In a post on X, he expressed that this is a moment of profound sorrow and grief for both India and Russia. Mr. Alipov also praised Dr. Singh's endearing demeanor, his expertise as an economist, and his unwavering commitment to India's progress.

**BAL-PURASKAR**

President Droupadi Murmu conferred the Pradhan Mantri Rashtriya Bal Puraskar to 17 children for their exceptional achievements in seven categories in New Delhi yesterday. The awardees, hailing from 14 states and union territories, were recognized for their remarkable contributions in Art and Culture, Bravery, Innovation, Science and Technology, Social Service, Sports, and Environment. Each recipient was presented with a medal, certificate, and citation booklet. Prime Minister Narendra Modi and

Women and Child Development Minister Annapurna Devi also interacted with the awardees.

**AMIT SHAH - BBSSL**

Union Home and Cooperation Minister Amit Shah has said that the Bhartiya Beej Sahkari Samiti Limited (BBSSL) should focus more on the seed production that requires less water and pesticides. Chairing a review meeting of the BBSSL in New Delhi, he said efforts should be made to ensure that small farmers achieve the highest possible yields. The Home Minister said, the BBSSL has a crucial role in realising Prime Minister Narendra Modi’s vision of “Sehkar Se Samriddhi” and empowering farmers. He calls on the BBSSL to focus on the collection and preservation of India’s traditional seeds. In this context, Mr Shah set a target for Samiti to connect with an additional 20,000 co-operatives by the year 2025-26. The home minister said, the BBSSL is working rapidly towards the collection and preservation of India’s traditionally nutritious seeds. He emphasised that the IFFCO and the KRIBHCO should evaluate the nutritional value of our indigenous and hybrid seeds.

**SHOOTING- NATIONAL CHAMPIONSHIP**

In Shooting, Olympian Vijayveer Sidhu clinched the Men's 25 metre rapid fire Pistol title at the 67th National Championship in Tughlakabad yesterday. Vijayveer, who finished ninth at the Paris Olympics, scored 28 out of 40 shots. Another Olympian, Gurpreet Singh won the silver, with 25 shots, while Shivam Shukla bagged the bronze, with 23 shots

**SHUKLA DP-II 27.12.2024**

**DAY. CRICKET-IND-AUS - DAY 2**

In Test cricket, Australia were all out for 474 in their first innings on Day 2 of the fourth Test match of the Border-Gavaskar Trophy against India in Melbourne. In reply, India were ___________ for __________, in their first innings, when last reports came in. Earlier, Australia added 163 runs to their overnight score of 311 for 6 on Day 2. Steven smith scored 140 runs for the Aussies. For India, Jaspreet Bumrah took 4 wickets while Ravendra Jadeja bagged 3 wickets. The Indian team is wearing black armbands in Melbourne, to honour the former Prime Minister Manmohan Singh, who died in New Delhi last night. Earlier yesterday, Sam Konstas sparked the home team's charge with a scintillating 60 runs, marking a dream debut. Usman Khawaja and Marnus Labuschagne have also contributed with fifties for the hosts. Both the teams have won one match

each in the five-match series.

**<><><> VISHNU/NET/0835 HRS**

**DAY. WOMEN'S CRICKET**

In women's Cricket, third and final ODI of the three-match ICC Championship series between India and West Indies is underway at the Kotambi Stadium in Vadodara. West Indies were ____ for ___ in _____ overs, when reports last came in. Earlier, the visitors won the toss and opted to bat first. India have already secured the series, having won the first two matches. The Women in Blue claimed a dominant 211-run victory in the first ODI, and followed it up with a 115-run win in the second ODI. The Indian women’s team is now aiming for a clean sweep in the tournament.